प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

आज़ादी का अमृत महोत्सव

06/10/2023

# విద్యాసాగర్ కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, మిడ్నాపూర్, పశ్చిమ బెంగాల్ వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నగదు జరిమానా విధింపు

'గృహఋణాలకు' సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన మార్గనిర్దేశాలను అనుసరించకపోవడం వలన రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A (1)(c) తో పాటు 46 (4)(I) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా సెప్టెంబర్ 14, 2023 తేదీన జారీ చేసిన ఉత్తర్వు ద్వారా విద్యాసాగర్ కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, మిడ్నాపూర్, పశ్చిమ బెంగాల్ వారిపై ₹1.50 లక్షలు (ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించడమైనది.

ఇట్టి చర్య బ్యాంక్ నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి లావాదేవిలతో గానీ, ఒప్పందాల చెల్లుబాటు విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం:**

మార్చి 31, 2022 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి నాబార్డ్ (NABARD) చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ తనిఖీలో భాగంగా అన్ని ప్రత్యుత్తరాల సమగ్ర పరిశీలన జరిపిన పిమ్మట ఒక కేంద్ర సహకార బ్యాంక్ వ్యక్తిగత ఋణగ్రహీతకు గృహఋణ మంజూరు పరిమితిని నియంత్రించుటలో ఆర్బిఐ రూపొందించిన విధివిధానాలను అనుసరించడంలో విఫలమైందన్న విషయం వెల్లడైనది.

కావున ఆర్బిఐ రూపొందించిన నిర్దిష్ట నిబంధనలను పాటించనందున బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది. భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పరిశీలించిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, లోగడ పేర్కొన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించుటలో లోపాలకు గాను ఆర్బిఐ విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా విడుదల: 2023-2024/1067**